ChimataMusic.com
Patha Patala Parnasala

# నా హృదయమా.. నా హృదయ ఉదయ రాగమా

చిత్రం: ప్రియ (1981)

పాడినవారు: బాలు, సుశీల, జానకి

సంగీతం: చక్రవర్తి

గీత రచయిత:

---

పల్లవి:

ఆఆ..ఆఆ.. అ.. ఆఆ..ఆఆ.. అ.. ఆఆఆ..ఆఆఆ..ఆఆ..ఆఆ..ఆ

నా హృదయమా.. నా హృదయ ఉదయ రాగమా

మాయనీ.. తీయనీ.. మధురగీతి పాడుమా

చరణం 1:

అందమై.. మకరందమై..

మందబంధ మలయానిత గంధమై..

మదనుని విరివిల్లున అరవిందమై..

ఎలతేటి ఎద మీటు ఆనందమై.. ఎలతేటి ఎద మీటు ఆనందమై..

పులకరించు కుసుమమా.. పులకరించు కుసుమమా

నా హృదయమా.. నా హృదయ ఉదయ రాగమా

చరణం 2:

ఆటవై.. సయ్యాటవై..

చిలిపి వలపులాడే చెలగాటమై..

తలపుల తత్తరల తచ్చాటవై..

పరువాల సరదాల బూచాటవై.. పరువాల సరదాల బూచాటవై..

కరిగిపోవు స్వప్నమా.. కరిగిపోవు స్వప్నమా

ChimataMusic.com
Patha Patala Parnasala

నా హృదయమా.. నా హృదయ ఉదయ రాగమా..

మాయనీ.. తీయనీ.. మధురగీతి పాడుమా

**చరణం 3:**

వాణివై.. వరవీణవై..

బృందావన సమ్మోహన వేణువై..

పదకవితా మృదుభాషల బాణివై..

అనురాగ రాగాల నెరజాణవై.. అనురాగ రాగాల నెరజాణవై..

గానమైన మౌనమా.. గానమైన మౌనమా

**చరణం 4:**

గాలివై.. చిరుగాలివై..

సిరిమల్లెల చిరుజల్లుల వేళవై..

కనుసన్నల తెలివెన్నెల జాలువై..

జోజోల ఉయ్యాల జంపాలవై.. జోజోల ఉయ్యాల జంపాలవై..

సేదదీర్చు నేస్తమా.. సేదదీర్చు నేస్తమా

ChimataMusic.com
Parna Patala Parnasala

నా హృదయమా.. నా హృదయ ఉదయ రాగమా..

మాయనీ.. తీయనీ.. మధురగీతి పాడుమా